


# సమస్యలు - పరిష్కారాలు

## - డా.యండమూరి వీరేంద్రనాథ్



సమస్య రాగానే మనం పరిష్కారం ఆలోచించటం మానేసి, విచారించటం ప్రారంభిస్తాం.

సముద్రం ఎంత పెద్దదైనా, నీళ్ళని లోపలికి రానివ్వకపోతే పడవ మునగదు. సమస్య ఎంత పెద్దదైనా, మనసులోకి రానివ్వకపోతే బాధ ఉండదు.

పాతికశాతం సమస్యలు పరిష్కారం లేనివి. పరిష్కారం లేని ఈ పాతిక శాతం గురించీ మనం జీవితంలో సగభాగం ఆలోచిస్తూ గడిపేస్తాం. ఇంకో యాభై శాతం సమస్యలు మనకి ఇతరుల వల్ల వచ్చేవి. అవి తీరాలంటే మారవలసింది వాళ్ళు. మనం కాదు. తాగుబోతు భర్త, దుబారా భార్య, గయ్యాళి అత్తగారు, చెడుదార్లో సంతానం వగైరా. వాళ్ళని మార్చటం ఎలా అని నిరర్థకంగా విచారిస్తూ మరో పాతిక శాతం కాలం గడిపేస్తాం. మిగిలిన పాతిక శాతం సమస్యల్నుంచి బయటపడాలంటే కఠినమైన నిర్ణయాలు అమలు జరపాలి. దురదృష్టవశాత్తూ ఇటువంటి సందర్భాల్లో మనం ఆలోచిస్తూ కూర్చుంటాము తప్ప నిర్ణయాలు తీసుకోము. తీసుకున్నా, అమలు జరపం.

...

ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో, ఆ నిర్ణయాన్ని ఎలా అమలు జరపాలో, ఏ సమస్యకి ఎలాంటి నిర్ణయం తీసుకుంటే సమస్య తాలూకు సాంద్రత తగ్గుతుందో ఆత్మీయంగా చెప్పే పుస్తకం.

బొమ్మలు: డా. జయదేవ్

# ముందు మాట

**ఈ** పుస్తకంలోని చాలా ప్రశ్నలు నవ్య, సాక్షి మొదలైన పత్రికలలో ప్రచురింపబడినవి. కొన్ని ప్రశ్నలు, సభల్లో ఉపన్యాసం అనంతరం శ్రోతలు అడిగినవి, మరి కొన్ని మిత్రుల మధ్య జరిగిన సంభాషణలో దొర్లినవి. కేవలం రెండు ప్రశ్నలు మాత్రం సమాధానం ఇవ్వటం కోసం సృష్టింపబడినవి.

కొన్ని సమాధానాల్లో కొన్ని కొటేషన్లు, చిన్న చిన్న కథలు, సంఘటనలు, సందర్భాలబట్టి గతంలో వ్రాసిన పుస్తకాల నుంచి పునరుద్ధాటించబడినవి. వీలైనంత ఎక్కువ మంది పాఠకులకు విషయం చేరాలనే ఉదేశంతో వాటిల్ని తిరిగి ప్రస్తావించడం జరిగింది. వీటిని అంతకు ముందే చదివిన పాఠకులకు ఈ పునరుక్తి విషయమై క్షమాపణలు. ఇక్కడ, సమాధానాల కన్నా... ప్రశ్నలు ముఖ్యమని ఉద్దేశ్యం. ప్రస్తుతం యువత ఎలాంటి సమస్యలతో బాధపడుతోందన్న విషయం తెలియజెప్పటంకోసం, జవాబుల్ని పునరుక్తీకరించటం జరిగింది. అదే విధంగా, కాపీ రైట్ లేని ఇంటర్నెట్ బొమ్మలు కొన్ని వాడుకోవటం జరిగింది. ఆ అజ్ఞాత కళాకారులకి కృతజ్ఞతలు.

చివరిగా ఒక మాట.

ఈ ప్రపంచంలో ఏ ఇద్దరి అభిప్రాయాలూ ఒకలా ఉండవు. ఇందులోని కొన్ని అభిప్రాయాలు కొంతమందికి నచ్చకపోవచ్చు. మరి కొందరికి కడుపులో దేవినట్టుగా కూడా అనిపించవచ్చు. ముందే చెప్పినట్టు ఎవరి అభిప్రాయాలు వారివి. దీనికోసం వాదనలు, ప్రతివాదనలు అనవసరం. వాదించేటప్పుడు మనం అవతలి వారిని అర్థం చేసుకోవటానికి వినం. మనం గెలవటానికి వీలుగా జవాబు ప్రిపేర్ చేసుకుంటూ వింటాం. ఇద్దరు రెచ్చిపోయి దీర్ఘంగా వాదించుకుంటున్నారంటే, అందులో ఒకరు మూగ, మరొకరు చెవిటి.

మూగ వాడికి అందరూ చెవిటి వాళ్ళలాగా కనబడతారు. చెవిటి వాడికి ప్రపంచమంతా మూగగా ఉన్నట్టు అనిపిస్తుంది. అర్థం – పర్థం లేని వాదనల పరమార్థం ఇదే.

వాదనలో గెలవటానికి అత్యుత్తమ సాధనం చిరునవ్వు. ఇతరులతో వచ్చే చాలా సమస్యల్ని 'నవ్వు' పరిష్కరిస్తుంది. 'మౌనం' సమస్యల్ని రాకుండా చేస్తుంది.

–రచయిత.

ప్రేమ

(ప్రేమ అనే సబ్జెక్టు గురించి నిజానికి ఇన్ని ప్రశ్నలు–సమాధానాలూ అనవసరం. కానీ జనం, ముఖ్యంగా యువత, ప్రేమ కారణంగా ఎన్ని రకాల బాధలు పడుతున్నారో పాఠకులకు తెలియటం కోసం వివిధ రకములైన ఉత్తరాలను ప్రస్తావించటం జరిగింది. అంతే కాదు. ప్రేమలో ఇంకా పడని యువతకి, వివాహత్పూర్వ ప్రేమ వల్ల ఎన్ని కష్టాలుంటాయో తెలియ చెప్పటం కూడా ఒక కారణం. ఒకటి మాత్రం నిజం. మనకి చిన్నదిగా కనపడిన సమస్య వారికి మేరు పర్వతంలా తోచవచ్చు. ఈ ప్రశ్నలు చదివేటప్పుడు ఆ విధంగా ఆలోచించండి)

### బి.ప్రసాద్, కడప:

**నాకు ఒక అమ్మాయితో స్నేహం ఉంది. ఓసారి మా కాలేజ్ లో ఫంక్షన్ జరిగింది. ఆ సమయంలో తన దగ్గర డబ్బులు లేవని ఆ అమ్మాయి అంటే నేను ఇచ్చాను. తీసుకుంది. తర్వాత కొన్ని రోజులకి నేను సరదాగా తనతో నా డబ్బులు ఎప్పుడిస్తావ్ అని అడిగాను. అంతే... ఆ అమ్మాయి సీరియస్ అయిపోయింది. నేను జోక్ చేశాను అని ఎంత చెప్పినా వినిపించుకోవడం లేదు. ఇది ఎలా డీల్ చేయాలి? నేను జోక్ చేశానని తనని ఎలా నమ్మించాలి?**

ఇంతచిన్న విషయానికే సీరియస్ అయిపోయి, ఎంతచెప్పినా వినిపించుకోని అమ్మాయితో 'ఏమి ఆశించి' స్నేహం చేద్దామనుకుంటున్నావ్ బ్రదర్. వదిలేయ్.

### జగదీశ్, ఈ–మెయిల్:

**నేను జాబ్ చేస్తుననప్పుడు నాకు ఒక అమ్మాయి పరిచయమైంది. ఇదదర్ం బాగా క్లోజ్ ఫ్రెండ్స్ అయ్యాం. మాది పవిత్ర స్నేహం. ఒకే మంచం మీద పడుకుని మాట్లాడుకున్నా ఎప్పుడూ హద్దులు దాటలేదు. రాత్రంతా కబుర్లు చెప్పుకునే వాళ్ళం. ఒక్కసారి మాత్రం ఆమె చేతిని నా చేతిలోకి తీసుకున్నాను. అంతే. అంతా బాగానే ఉందనుకునే లోపు ఈ మధ్యే ఆ అమ్మాయికి వేరే అబ్బాయితో మ్యారేజ్ జరిగింది. అపహటి నుంచి ఆమె నాతో సరిగ్గా మాట్లాడటం లేదు. అంటీ ముటటనట్టుగా ఉంటోంది. ఇదివరకు ఎంతో క్లోజ్‌గా ఉండే తను, ఈ మధ్య నాతో ఏదో కొత్త వయక్తితో మాట్లాడుతుననట్లుగా మాట్లాడుతోంది. ఒకప్పుడు క్లోజ్ ఫ్రెండ్ అన్న తనే, ఇప్పుడు అదంతా అపహటి మాట అంటోంది. ఈ పరిస్థితి నాకు నరకంలా ఉంది. తన గురించి ఆలోచించకుండా ఉండలేకపోతున్నా. నా పరిసథతి ఏమిటో నాకే అర్థం కావడం లేదు. దయచేసి తగిన పరిష్కారం సూచించండి.**

ఒక వ్యక్తి తన మనసులో భావాలు మరో వ్యక్తితో పంచుకోవటం కోసం పెట్టుకునే పేరే 'స్నేహం' అని ఎక్కడో వ్రాసాను. దీనికి తోడు, స్త్రీ పురుషుల మధ్య స్నేహంలో 'ఆకర్షణ' అనే మరో అంశం కూడా ఉంటుంది. అది ఎటువంటి ఆకర్షణ అన్నది మీ మనసుకే తెలియాలి. స్త్రీ పురుషుల మధ్య 'పవిత్ర స్నేహాన్ని' భర్త కూడా ఒప్పుకోరు. అంతవరకూ ఎందుకు? మీ తల్లిగారికి ఒక పవిత్రస్నేహితుడు ఉండి, అది మీ తండ్రిగారికి ఇష్టమైనా కూడా, ఆయన లేనప్పుడు వచ్చి ఒకే మంచం మిద పడుకుని కబుర్లు వేసుకుంటే మీకెలా ఉంటుంది? ఇన్ని గొడవలెందుకని మీ స్నేహితురాలు మిమ్మల్ని దూరంగా పెట్టి ఉండవచ్చు. మీరు ఆమెకు రాఖీ కట్టి వాళ్ళ ఫామిలి ఫ్రెండ్ అవ్వటం ఒక మార్గం. మీరు కూడా పెళ్ళి చేసుకుని, మీ భార్యలోనే మంచి స్నేహితురాల్ని చూసుకోవటం దానికన్నా ఉత్తమ మార్గం.

### బీఎన్, ప్రకాశం జిల్లా:

**నేనో ప్రభుత్వ ఉద్యోగిని. మూడేళ్లుగా ఓ అమ్మాయిని ప్రేమిస్తున్నాను. కానీ మా ఇంట్లో వాళ్లు మా ప్రేమను అంగీకరించడం లేదు. వేరే కులం అమ్మాయి కాబట్టి చేసుకోవడానికి వీల్లేదు అంటున్నారు. తనను చేసుకుంటే సమస్యలు వస్తాయి, మాకు, బంధువులకు శాశ్వతంగా దూరంగా**

**ఉండాల్సి వస్తుంది అంటున్నారు. వాళ్ల మాట వినాలనే ఉంది. కానీ ఈ విషయం తెలిసి ఆ అమ్మాయి రెండుసార్లు ఆత్మహత్యా ప్రయత్నం కూడా చేసింది. తన ఇంట్లో పరిస్థితులు కూడా బాగోవు. వాళ్ల అమ్మానాన్నలు తనతో సరిగ్గా మాట్లాడరు. వాళ్ల అక్క దగ్గర ఉంటోంది. చాలా మంచి అమ్మాయి సర్. తనకి కూడా అన్యాయం చేయాలనిపించడం లేదు. నిర్ణయం తీసుకోలేక ఇబ్బంది పడుతున్నాను. సలహా ఇవ్వండి.**

ఆ అమ్మాయి మీ పట్ల గాఢమైన ప్రేమలో ఉన్నదా? లేక మిమ్మల్ని ఎమోషనల్‌గా మార్చి వివాహం చేసుకోవటం కోసం ఆత్మహత్యా ప్రయత్నం చేసిందా అన్నది ముందు నిర్ధారించుకోండి. మూడేళ్ళుగా ప్రేమలో ఉండి ఇంకా ఈ విషయాన్ని ఎందుకు నానుస్తున్నారు? మీరు




ప్రభుత్వ ఉద్యోగి. కేవలం కులం కారణంగా ఒక అమ్మాయిని దూరం పెట్టాలి అనుకున్నప్పుడు... ప్రేమించే ముందూ, ఆ అమ్మాయిని ముగ్గులోకి దింపే ముందు ఆ విషయం మీకు తెలీదా? ఇంత దూరం వచ్చిన తర్వాత మీరు ఎలా వెనక్కు వెళ్ళగలరు? ఈ విషయాలన్నీ మీ పెద్దవాళ్ళతో కూలంకషంగా చర్చించి వారిని ఒప్పించండి. ప్రేమించిన అమ్మాయిని శాశ్వతంగా దూరం చేసుకోవటం కన్నా, కేవలం ఆ అమ్మాయిని వివాహం చేసుకున్నందుకు దూరం అయిపోతున్న బంధువులని శాశ్వతంగా దూరం చేసుకోవటం మంచిది.

ఓ సోదరుడు:

**నేను, నా స్నేహితుడు డిగ్రీ పూర్తిచేసి ఓ స్కూల్లో టీచర్లుగా చేరాం. ఓరోజు మార్కెట్ కి వెళ్లినప్పుడు తొమ్మిదో తరగతి విద్యార్థిని అక్కడ తారసపడింది. తను ఎందుకో నాకు చాలా నచ్చింది. తనని అలానే చూస్తూ ఉండిపోయాను. తనూ అంతే. తర్వాత స్కూల్లో కూడా అలాగే జరిగింది. మెల్లగా నాకు తను అంటే ఇష్టం ఏర్పడింది. వాళ్ల నాన్న మొబైల్ నంబర్ కి మెసేజ్ చేస్తే, రిప్లై ఇచ్చింది. రెండు నెలల పాటు బాగానే గడిచింది. ఆ తర్వాత నేను ఉద్యోగానికి రాజీనామా చేసి కాంపిటీటివ్ పరీక్షలకు కోచింగ్ తీసుకోవడం మొదలుపెట్టాను. ఓరోజు అనుకోకుండా ఆ అమ్మాయి ఫ్రెండ్ కనబడితే తన ప్రస్తావన వచ్చింది. నాకు తనంటే ఇష్టమని ఆ అమ్మాయితో చెప్పాను. తను వెళ్లి ఏం చెప్పిందో తెలియదు కానీ ఆ రోజు నుంచీ ఆ అమ్మాయి నాతో మాట్లాడటం మానేసింది. కనిపిస్తే తల దించుకుంటుంది. మెసేజ్ ఇస్తే రిప్లై ఇవ్వదు. ఎందుకు అలా మారిపోయిందో అర్థం కావడం లేదు. తన గురించే ఆలోచిస్తూ నేను చదువు మీద మనసు పెట్టలేక పోతున్నాను. ఎలాగైనా గవర్నమెంట్ జాబ్ సంపాదించాలని ఉంది కానీ, చదువు ఎక్కడం లేదు. నేను ఓ విద్యార్థిని పట్ల ఇలాంటి భావాలు కలిగివుండటం తప్పే. కానీ తనంటే నాకు ఎందుకో చాలా ఇష్టం. నాకు చాలా దుఖం కలుగుతోంది. నన్నేం చేయమంటారు?**

తొమ్మిదో తరగతి అమ్మాయంటే సాధారణంగా మైనరయ్యుంటుంది. అటువంటి వారితో సంబంధం మిమ్మల్ని కటకటాల వెనక్కి పంపించే ప్రమాదం ఉంది. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండండి. వాళ్ళ నాన్నగారి ఫోనుకి మీరు మెసేజిలు పంపుతున్నారు. అది మరీ ప్రమాదం. ఎన్నో సందర్భాల్లో గ్రామస్తులు టీచర్లకి దేహశుద్ధి చేయటం చదివే ఉంటారు కదా. ప్రేమలో పడితే చదువు ఎక్కకపోవటం సహజమే. కాబట్టి కొంతకాలం దాన్ని దూరంగా పెట్టండి. దీనికి మీకు నిర్వాణయోగ ప్రక్రియ ఉపయోగపడుతుంది. దాని గురించి వివరంగా 'విజయ రహస్యాలు' అనే పుస్తకం లో ఇచ్చాను. ప్రాక్టీసు చేయండి.




ఆ అమ్మాయి మీ మెసేజ్‌కు రిప్లయ్ ఇవ్వటంలో కేవలం స్నేహ భావమో లేక మీరు పెద్దవారనే గురుభావమో ఉండి ఉండొచ్చు. ఎప్పుడైతే మీరు ప్రేమను ప్రకటించారో ఆ చిన్న అమ్మాయి తన గూడులోకి వెళ్ళిపోయింది. పదిహేనేళ్ళ అమ్మాయి ఆ విధంగా ప్రవర్తించటంలో ఆశ్చర్యమేమీ లేదు. తనంటే మీకు చాలా ఇష్టం అన్నారు. మొదటి ప్రేమలో ఇటువంటి ఆకర్షణలు చాలా బలంగా ఉంటాయి. ముందే చెప్పినట్టు కొంతకాలం కేవలం చదువు మీదే ఏకాగ్రత నిలిపితే మీ భవిష్యత్తుకి మంచిది. ప్రేమ

ముఖ్యమే. కానీ భవిష్యత్తు దానికన్నా ముఖ్యం కదా.

**సురేశ్, హైదరాబాద్:**

**నేను ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాను. మూడేళ్లుగా ఒక అమ్మాయిని గాఢముగా ప్రేమిస్తున్నాను. మేమిదద్రం చాలాకాలంగా ఫ్రెండ్స్. అందువల్ల ప్రేమ విషయాన్ని ఆమెకు చెపపలేకపోతున్నాను. ఆమె చాలామంది జులాయి అబ్బాయిలతో తిరగడం కళ్లారా చూశాను. అయినా ప్రేమించడం మానుకోలేక పోతున్నాను. మరోవైపు ఆమె వాళలతో తిరగడం తట్టుకోలేకపోతున్నాను. ఒక్కోసారి కోపం. మరో సారి బాధ. పిచ్చెక్కుతోంది. ఏం చేయాలో చెప్పండి.**



మనకి దొరకనిది ఎప్పుడూ బాధగానే ఉంటుంది. మనం తప్ప, మన గర్ల్ ఫ్రెండ్ ని ప్రేమించిన ప్రతి కుర్రాడు జులాయి వెధవలాగే కనపడతాడు. ఎనిమిదో క్లాసులో ఉండగా ప్రేమలో పడ్డ మీరు, ఏ గమ్యం ఊహించి ప్రేమిస్తున్నారు? పెళ్ళా? కేవలం తిరగటం కోసమా? తిరగటం (ఈ పదం మీరు వాడిందే) కోసం అయితే, మీరు ఇసంత మాత్రం నచ్చకే గదా ఆమె మీతో తిరగటానికి ఒప్పుకోవటం లేదు. పెళ్ళి చేసుకుందామని ప్రేమిస్తే మాత్రం, మీరు అదృష్టవంతులు. భార్య అయిన తరువాత తిరిగితే మరింత బాధ కదా. ఇలా పాజిటివ్ గా ఆలోచించండి. జీవితంలో పైకి వస్తే, మిమ్మల్నే బోలెడు మంది ప్రేమిస్తారు. ఐన్‌స్టీన్ నుంచీ అబ్దుల్ కలాం దాకా అందరూ అలాగే ప్రేమింపబడ్డారు. అఫ్కోర్స్. మరో అర్థం లో.

**అరవింద్, నంద్యాల:**

**నేను డిగ్రీ పూర్తి చేసి, మూడేళ్లుగా బ్యాంక్ పరీక్షలకు కోచింగ్ తీసుకుంటున్నాను. ఓ మంచి అవకాశం వస్తే ఓ అమ్మాయి ప్రేమలో పడి దాన్ని పోగొట్టుకున్నాను. ఆ అమ్మాయీ దక్కలేదు, అవకాశమూ పోయింది. ఇటీవల మరో అమ్మాయి కోసం పిచ్చోడిలా తిరుగుతున్నాను. దాంతో నా స్నేహితులు నన్ను చాలా ఏడిపిస్తున్నారు. నువ్వీ జన్మలో మారవు అంటూ తిడుతున్నారు. నేను ఎలా అయినా ఉద్యోగం తెచ్చుకోవాలి. అందుకు ఏం చేయాలో సలహా ఇవ్వండి.**

బ్యాంక్ ఉద్యోగం సంపాదించలేని మీ అశక్తతకి 'అమ్మాయి ప్రేమ' అనే అంశాన్ని కారణంగా తీసుకుని ఆత్మవంచన చేసుకుంటున్నారేమో అని నా అభిప్రాయం. రెండో అమ్మాయి కోసం పిచ్చోడిలా తిరుగుతున్నాను అని వ్రాశారు. అర్థం కాలేదు. ఆ రెండో అమ్మాయి మీ ప్రేమను ఒప్పుకుందా? ఒప్పుకోకపోతే పిచ్చోడిలా తిరుగుతున్నారా? ఒప్పుకున్న తరువాత పిచ్చోడయ్యారా? మొదటి అమ్మాయి ప్రేమలో పడి, అవకాశం పోగొట్టుకోవటం ఏమిటో కూడా అర్థం కాలేదు. ఏదైనా ఒక సమస్యకి పరిష్కారం అడుగుతున్నప్పుడు చెప్పేవారికి అర్థమయ్యేటట్టు వివరంగా ప్రశ్న వ్రాయాలి.

**శివ, మదనపల్లె:**

**నేను పీహెచ్‌డీ స్కాలర్‌ని. ఒక అమ్మాయిని ఇష్టపడ్డాను. ఆమె ఒప్పుకుంటే ఆమె ఇంట్లోవాళ్ళని ఒప్పించి పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నా. తనకు ఈ విషయం చెబితే ముందు ఇష్టం లేదని చెప్పింది. నేను నిరాశలో పడ్డాను. తను చాలా మంచి మనసున్న అమ్మాయి. తను నిరాకరించినా నేను నా ప్రయత్నం మానుకోలేదు. ఒక రోజు తనకు ఇష్టమేనని చెప్పింది. చాలా హ్యాపీగా ఫీలయ్యా. ఇదదర్ం బాగా దగగర్య్యాం. అయితే, మా కులాలు వేరు. వాళ్ల ఇంట్లోవాళ్లు ఒప్పుకుంటారా అనేది అనుమానమే. అలాగని ఇద్దరం ఒకరిని విడిచి ఇంకొకరం ఉండలేం. ఈ పరిస్థితిలో ఏం చేయాలి?**

అంతిమ గమ్యం తెలియకుండా అడుగు ముందుకు వెయ్యటం విజ్ఞుల లక్షణం కాదు. పెద్దలు వప్పుకోరన్న విషయం మీకు తెలిసీ 'బాగా' ఎందుకు దగ్గరయ్యారు? కోరి ఎందుకు బాధలు తెచ్చుకున్నారు? సరె. గతం గతః. జరగవలసింది ఆలోచిద్దాం.

భయం సమస్య కాదు. బలహీనత. దాని వల్ల వచ్చేది సమస్య..! పిల్లలు తమ ప్రోగ్రెస్ రిపోర్ట్ చూపించకుండా దాచటానికి కారణం ‘భయం’. చాలా విషయాల్లో మనం కూడా అలాగే ప్రవర్తిస్తాం. ‘భయం’ నేటి సమస్యని రేపటికి వాయిదా వేసేలా చేస్తుందే తప్ప సమస్యకు పరిష్కారం చెప్పదు.

వెళ్ళి ఇరువైపు పెద్దల్నీ అడిగి చూడండి. వాళ్ళు కాదంటే ఏమి చెయ్యాలో అప్పుడు ఆలోచిద్దాం. మొదటి మెట్టు ఎక్కకుండా, ఊరికే శిఖరం వైపు చూస్తూ నిల్చుంటే ఏమి లాభం?

**కోటేశ్వరరావు, కాకినాడ.**

**నేనొక అమ్మాయిని ప్రేమించాను. నా ప్రేమను చెప్పినప్పుడు తన గతం చెప్పింది. తానో అబ్బాయిని ప్రేమించానని, అతనికి అన్ని రకాలుగానూ దగ్గరయ్యానని, ఇద్దరూ విడిపోయారని చెప్పింది. తన నిజాయితీ కారణంగా నేను తనని యాక్సెప్ట్ చేశాను. కానీ తను ఈ మధ్య సడెన్ గా మారిపోయింది. ‘నాకు ప్రేమ మీద నమ్మకం పోయింది, నువ్వు నాకు మంచి స్నేహితుడిగా ఉండు’ అంటోంది. కారణం అర్థం కాక ఆరా తీస్తే... పాత లవర్‌కి మళ్లీ దగ్గరయ్యిందని తెలిసింది. నేనిప్పుడేం చేయాలి? తను కోరుకున్నట్టు స్నేహితుడిగా ఉండాలా లేక సంబంధాలన్నీ తెంచేసుకుని నా పని నేను చేసుకోవాలా?**

మీరు చెప్పినట్టు మీకు రెండే ఆప్షన్లు. 1. తనతో స్నేహంగా ఉండటం, 2. తనతో సంబంధాలన్నీ తెంచేసుకోవటం. స్నేహితుడిగా ఉండటం వల్ల మీకొచ్చే లాభనష్టాలు బేరీజు వేసుకోండి. ఆమెను వివాహం చేసుకోవాలనుకుంటున్నారా? లేదా కేవలం



స్నేహితుడిగానే ఉందామనుకుంటున్నారా? సంబంధాలన్నీ తెంచేసుకుంటే మీరు మరింత మనః స్థిమితంగా ఉంటారేమో ఆలోచించండి. ఆమె నిజాయితీని ఇష్టపడ్డానన్నారు. ఇప్పుడుకూడా అలాగే ఇష్టపడండి. ఒకవేళ ఆమెకు తరువాత్తరువాత మరో ముగ్గురు నలుగురు స్నేహితులు ఏర్పడ్డా, దాన్ని కూడా ఒప్పుకోవటానికి మీ మనసు సిద్ధపడితే, స్నేహం కొనసాగించండి. 'ఇంత నిజాయితీని నేను భరించలేను బాబోయ్' అని మీ

**మనసు వేధిస్తూంటే మాత్రం, ఈ స్నేహాన్ని వదిలెయ్యండి.** "స్నేహితురాలు ఎవరితో ఉంటోంది? ఎక్కడికి వెళ్తోంది?" లాంటి ఆరా తీయటాలూ, డిటెక్టివ్‌లను పెట్టటాలూ మొదలయిన పత్తేదారు పనులు ఎప్పుడూ మనసులను కలచివేస్తూ ఉంటాయి. ఆమెను మీరు వివాహం చేసుకునే ఉద్దేశ్యం లేనప్పుడు ఆమె జీవితం ఆమెది. లేక కేవలం ఆమెను స్నేహితురాలిగా చూసిన పక్షంలో ఆమె జీవితంలో మీరు ఒక చిన్న భాగం మాత్రమే. మిగతా భాగంలో ఎవరుంటే మీకు ఎందుకు? ఈవిధంగా ఆలోచిస్తే మీకు మనశ్శాంతి దొరుకుతుంది.

### పర్సాద్,హైదరాబాద్:

**మూడేళ్లుగా ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నాను. ఏడాది కిందట పర్పోజ్ చేస్తే తను అపపటికే వేరే వయక్తితో ప్రేమలో ఉననట్టు చెప్పింది. అయితే, ఆమెను మర్చిపోలేకపోతున్నాను. తను లేకపోతే జీవితంలో ఏదో పోగొట్టుకుననట్టే అనిపిస్తోంది. ఆమెను కన్విన్స్ చేయాలా? మర్చిపోవాలా? అర్థం కావట్లేదు. పరిష్కారం చెప్పండి.**

ప్రేమ గుడ్డిదా? కాదు. నిజమైన ప్రేమ నాలుగు వైపులా చూస్తుంది. ఆకర్షణ మాత్రమే గుడ్డిది. ఆకర్షణ కేవలం గుడ్డిదే కాదు. మూగదీ, చెవిటిదీ, పిచ్చిది కూడా..! ఆకర్షణ బలమైనది. ఎక్కడలేని శక్తీ ఇస్తుంది. ఒకరిమీద ఆకర్షణ ఎందుకు కలుగుతుందో ఏ సైకాలజిస్టూ వివరించలేదు. మరేవర్నో ప్రేమించిన అమ్మాయిని ప్రేమించారు. మీది ప్రేమే అయితే నిశ్శబ్దంగా ప్రేమిస్తూ ఉండండి. ఆకర్షణ అయితే అంతకన్నా బలమైన మరో ఆకర్షణ లో పడండి. కౌన్సెలింగ్‌కి వెళ్ళేముందు “1. నా సమస్యకు పరిష్కారం ఉందా 2. ఆ పరిష్కారం నాకు తెలుసా లేక ఇంకొకరి సలహా కావాలా 3. వారిచ్చిన సలహా నేను అమలు జరపగలనా” అన్న మూడు విషయాలు ఆలోచించుకోవాలి.

### రఘువర, రాజమండ్రి:

**నేను, ఒక అమ్మాయి ప్రేమించుకోవటం మొదలు పెట్టి ఓ సంవత్సరం అయింది. కానీ సంవత్సరం అయ్యేసరికి తన మీద నాకు నిరాసక్తత వచ్చేసింది. పెళ్ళి చేసుకుంటే ఒకే వ్యక్తితో జీవితాంతం..! కొత్తదనం లేనట్లు అనిపిస్తుంది..! ఇలా ఓ రకమైన కాంప్లెక్స్ కి లోనవుతున్నాను. జాబ్ కూడా ఒక సంవత్సరం మించి నేను ఎక్కడా పని చేయను. ప్రతీసారీ నేను కొత్తదనాన్ని కోరుకుంటాను. ఈ కాంప్లెక్స్ నుండి బయటపడే పరిష్కారాన్ని చూపగలరు.**


ప్రతిసారీ కొత్తదనాన్ని కోరుకుంటాను అని వ్రాశారు. అంటే భోజనమూ, దుస్తులూ, అన్నీ సంవత్సరం అయ్యేసరికి మారుస్తున్నారా? లేక ప్రియురాళ్ళీ, ఉద్యోగాన్నీ మాత్రమేనా? పై రెండు వాక్యాల్నీ మళ్ళీ ఒకసారి చదవండి. చాలా విషయాలు మనం రొటీన్‌గానే కొనసాగిస్తూ ఆనందాన్ని ఆస్వాదిస్తూ ఉంటాము. ఒక నెల భోజనం, మరొకరోజు పులిహోర, ఆపై బిర్యాని, ఆ తరువాత చపాతీలూ వెరైటీగా తినము కదా.

ఎంత కొత్తదనాన్ని ఆశించేవాడైనా సంవత్సరానికొకసారి పెళ్ళిచేసుకోడు. మీకు నిరాసక్తత వచ్చింది మీ స్వభావం వల్ల కాదు. ఆ అమ్మాయిని మనస్ఫూర్తిగా ప్రేమించకపోవటం వల్ల. ఈ కోణంలో ఒకసారి ఆలోచించి చూడండి. ప్రేమ వేరు. బంధం వేరు. మీకు సంతానం కలిగి, ఒక పొదరిల్లు నెమ్మదిగా అల్లుకోవటం మొదలుపెడితే మీరు రోజూ కొత్తగానే ఫీలవుతారు. పిల్లలతో తప్పటడుగులు వేయించటం నుంచీ, అక్షరాలు దిద్దటం వరకూ ప్రతీ విషయాన్నీ ఆస్వాదిస్తారు. వివాహబంధం లేకుండా కేవలం ప్రేమించుకోవటమే చేశారు కాబట్టి బహుశ అది మీకు బోరు కొట్టింది. దాన్ని మీ మనస్తత్వానికి అన్వయించుకొని అదేదో కాంప్లెక్సులాగ మీరు బాధపడుతున్నారు.

### ఫయాజ్, ఈ–మెయిల్:

**నేను ఇంటర్ చదువుతున్నాను. నాతో పాటే కాలేజీలో చేరిన ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నాను. తను నన్ను ప్రేమిస్తోందో లేదో తెలీదు. అయితే, ఆమె నన్ను ప్రేమిస్తోందని నా క్లాస్‌మేట్స్ చెబుతున్నారు. అలాగని, ఆమెకు పర్పోజ్ చేయాలంటే భయంగా ఉంది. ఒకవేళ ఆమెకు ఇష్టం లేకపోతే ఫ్రెండ్‌షిప్ దెబబతింటుందేమోననే ఆలోచన నన్ను కుదురుగా ఉండనివవడం లేదు. దీనివల్ల చదువు మీద దృష్టిపెటటలేకపోతున్నా. దయచేసి సలహా చెప్పండి.**

ముందు మీ స్నేహితులద్వారా మీ ప్రేమని వ్యక్తపరచండి. అ అమ్మాయి ఒప్పుకున్నట్టయితే మీరు వెళ్లి కలవండి. ఒక వేళ నిరాకరించినట్టుగా మాట్లాడితే, 'నాకేమీ సంబంధం లేదు, మా స్నేహితులే ఆట పట్టించటానికి అలా అన్నర'ని తప్పించుకోండి. అయితే మరో విషయం. ఇప్పుడు మీరు ఇంటర్‌లో ఉన్నారు. లాటిన్‌లో ఇంటర్ అంటే, 'మధ్యలో' అని అర్థం. జీవితం ఎటు వెళ్ళాలో నిర్ధారించుకోవలసిన ఈ వయసులో, ఈ ప్రేమలు అవసరమా? ఆలోచించుకోండి.



**రచన, గుంటూర్:**

**పద్దెనిమిదేళ్ళ వయసులో నాకు ఒక స్నేహితుడుండేవాడు. ఆరు సంవత్సరాల పాటూ ప్రేమించిన తర్వాత అతడు వేరే వివాహం చేసుకున్నాడు. నాకు బాగా దుఃఖం కలిగింది. అతడి మరో స్నేహితుడు ఓదార్చాడు. పాత స్నేహితుడి మీద కసితో నేను ఈ రెండో వ్యక్తికి దగ్గరయ్యాను. పైగా అతడు వివాహితుడు. ఆ విషయం నాకు చెప్పలేదు. ఒకరికి మనసు, ఒకరికి శరీరం అర్పించిన నేను భవిష్యత్తులో నా భర్తకు ఏ విధంగా న్యాయం చేయగలను? నాకు బాగా దుఃఖం కలుగుతోంది. సమాధానం ఇవ్వగలరు.**


మనం బాగా నమ్మినవాడు మనసు గాయపరిచి వెళ్ళిపోతే, ఆ షాక్‌ని, బాధని, 'ఇద్దరికీ (మనకీ, మనని మోసం చేసిన వ్యక్తికీ) తెలిసిన మూడో మనిషి దగ్గర వెలిబుచ్చుకోవాలనుకోవడం సహజం. కానీ ఎప్పుడైతే మూడో వ్యక్తికి చెప్పామో వారు దాన్ని క్యాష్ చేసుకునే అవకాశాలు ఉంటాయి. అయిపోయిందేదో అయిపోయింది. ఒక్క విషయం గుర్తుపెట్టుకోండి. జీవితాన్ని ఎప్పుడంటే అప్పుడు ఫ్రెష్‌గా ప్రారంభించ వచ్చు. మీ భర్తకి న్యాయం జరుగుతుందా లేదా అనేది, వివాహానంతరం మీ ప్రవర్తన మీద ఆధారపడి ఉంటుంది తప్ప, వివాహత్పూర్వ అనుభవం పై కాదు. వీలైనంత వరకూ గత అనుభవాల్ని స్మృతిపథంలోంచి చెరిపేయండి. సంతోషంగా ఎలా ఉండాలో మీకు 'కాలం' నేర్పుతుంది.

**పేరు లేదు:**

**నేను ఇంటర్‌లో ఒక వయక్తిని ప్రేమించాను. డిగ్రీలో ఈ సంగతి తెలిసి మా పేరెంట్స్ నన్ను కాలేజీకి పంపడం మానేశారు. అయితే మేం మా ప్రేమను మానుకోలేకపోయాం. వాళ్ల ఇష్టపరకారమే నడుచుకుంటానని మాట ఇచ్చిన తర్వాత కాలేజీకి వెళలనిస్తున్నారు. ఈలోగా అతడు వేరే మతం పుచ్చుకున్నాడని తెలియడంతో మేం విడిపోవాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే, ఇప్పుడు మరో వయక్తి నా జీవితంలోకి వచ్చాడు. నేను టెన్త్‌లో ఉననప్పటి నుంచే నా మీద ప్రేమ పెంచుకున్నాడు. అయితే, ఇంటర్‌లో నా ప్రేమ తెలుసుకోవడంతో వెనక్కుతగ్గాడు. నేను మొదట ప్రేమించినవయక్తికి దూరమయ్యాక నాకు మళ్లీ దగగరయ్యాడు. అతడి త్యాగం గురించి చెప్తూ ఉంటే నాకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. నిజమైన ప్రేమంటే ఏమిటో తెలిసింది. ఒకే కులానికి చెందిన మా కుటుంబాల మధ్య సాన్నిహిత్యం కూడా ఉంది. అతనికి ఆస్తులేమీ లేవు. మా పేరెంట్స్ ఇప్పుడు నాకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. ఆస్తిపరుడైన అబ్బాయి కోసం వెతుకుతున్నారు. ఇప్పుడు నేనేం చేయాలి?**

"మన జీవితంలోంచి ఒకరు నిష్క్రమించినప్పుడు, ప్రేమని తిరిగి ఫ్రెష్‌గా మొదలుపెట్టవచ్చనీ, ప్రేమని పునఃప్రారంభించటం తప్పు కాదనీ" చెప్పే ఒక 'పాజిటివ్' వివాదాస్పదమైన చర్చ ***ప్రేమ ఒక కళ*** అన్న పుస్తకంలో జరిగింది. "ప్రేమలో ఫెయిల్ అవుతే, జీవితం అక్కడే ఆగిపోదు. జీవితంలో కామాలే తప్ప ఫుల్‌స్టాపులు ఉండవు" అన్న ఆ పుస్తకంలోని వాక్యాలు నిజం చేసినందుకు ముందుగా అభినందనలు. 1. సమస్యలు రెండు రకాలు 1) భగవంతుడు సృష్టించినవి 2) మనిషి చేతులారా చేసుకున్నవి. అందులో భగవంతుడు సృష్టించినవి సమస్యలు రెండు రకాలు 1. అధిగమించలేనివి 2. అధిగమించేవి.

దురదృష్టవశాత్తు మనలో చాలామందిమి, సొంతంగా తయారు చేసుకున్న సమస్యలకి, అధిగమించలేని వాటికి ఎక్కువ బాధపడటం తప్ప, బయట పడగలిగే సమస్యల నుంచి బయటికి రావటానికి ప్రయత్నించము. ఈ కోణంలో ఆలోచించండి. ఇక మీ సమస్యకొస్తే, ప్రతీ సమస్యకీ రెండు మూడు పరిష్కారాలు ఉంటాయి. ఏ పరిష్కారం మనకు 'ఆరోగ్యకరమైన సంతోషాన్ని' ఇస్తుందో తెలుసుకుంటే, సగం సమస్యలు ఉండవు.




పరిష్కారం మెట్లు మెట్లుగా ఆలోచించాలి. 1. డబ్బు ముఖ్యమా? ప్రేమ ముఖ్యమా? ముందు తేల్చుకోండి. 2. ప్రేమ ముఖ్యమనుకుంటే, ఆ రెండో అబ్బాయిని మీ తల్లిదండ్రుల దగ్గరకు తీసుకు వెళ్ళండి. 3. వాళ్ళు వద్దంటే, అబ్బాయిని వదిలెయ్యాలా? మీ పెద్దల్ని వదిలెయ్యాలా తేల్చుకోండి. 4. అబ్బాయిని వదిలెయ్యాలనుకుంటే, పెద్దలు కుదిర్చిన పెళ్ళికొడుకుని మూడోసారి ప్రేమించి, జీవితాన్ని సుఖవంతం చేసుకోండి.

**(కొనసాగింపు వచ్చేనెల)**